


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 14-05-2025 | సంపుటి - 24 | సంచిక - 12 | రూ : 4 | పేజీలు: 8


## అందాల భామలకు పసందైన విందు

- చౌమొహల్లా ప్యాలెస్‌లో మిస్‌వరల్డ్ పోటీదారులకు ప్రభుత్వ ఆతిథ్యం
- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర ప్రముఖులు
- ప్యాలెస్ సందర్శన మరిచిపోలేని అనుభూతి అన్న ముద్దుగుమ్మలు
- నేడు వరంగల్ కోట, వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయ సందర్శన



2లో

## క్షిపణి వేగంతో
# బీడీఎల్, మిధానీ షేర్లు




- ఇతర ప్రభుత్వ, ప్రైవేటు రంగ రక్షణ కంపెనీల షేర్లు కూడా
- పరికరాల ఉత్పత్తి పెంచాలన్న ప్రధాని పిలుపు ఫలితం

పహల్గాంలో ఉగ్రవాదుల నరమేధానికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం విజయవంతంగా దాడులు నిర్వహించి, వాటిని నేలమట్టం చేయడమే కాదు.. ముష్కరులనూ అంతమొందించింది. ఈ దాడుల్లో దేశీయంగా ఉత్పత్తి చేసిన ఆయుధాలు, ఆయుధ సామగ్రిని

తరువాయి 2లో

## మూడు నెలల్లోగా ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థ

- ఆదాయం పెంపునకు 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు
- అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలపై కమిటీ
- ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి: భవిష్యత్తులో ప్రభుత్వ ఆదాయం పెరిగేందుకు గత 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు

తరువాయి 2లో





## రూ. 19 వేల కోట్లతో
# మెట్రో రెండోదశ మలిభాగం

- ప్రభుత్వానికి చేరిన డీపీఆర్‌లు
- జేబీఎస్-మేడ్చల్, జేబీఎస్-శామీర్‌పేట, శంషాబాద్ విమానాశ్రయం - ఫ్యూచర్‌సిటీ మార్గాల్లో నిర్మాణం

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైలు రెండోదశ మలిభాగం(2 బి) దాదాపు రూ.19వేల కోట్ల అంచనాలతో రూపుదిద్దుకుంది. మూడు మార్గాల్లో 86.5 కి.మీ. ప్రతిపాదించారు. జేబీఎస్ మేడ్చల్; జేబీఎస్ శామీర్‌పేట; శంషాబాద్ విమానాశ్రయంఫ్యూచర్‌సిటీ మార్గాలను ఇందులో చేర్చారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) బోర్డు ఇటీవల ఆమోదం తెలపడంతో నివేదిక తాజాగా ప్రభుత్వానికి చేరింది. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపిన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

### హకీంపేట రన్‌వే కింద నుంచి ఎలైన్‌మెంట్

మూడు మార్గాలకు వేర్వేరుగా డీపీఆర్‌లను సిద్ధం చేశారు. ఎక్కడా డబుల్ డెక్‌ని ప్రతిపాదించ లేదు. గతంలో జేబీఎస్‌శామీర్‌పేట, జేబీఎస్‌మేడ్చల్ మార్గాల్లో డబుల్ డెక్ స్తంభాలను వేయాలని కసరత్తు జరిగింది. ఒక అంతస్తులో రహదారి, రెండో అంతస్తులో

తరువాయి 2లో

# ‘ఎన్‌డీబీ’ పనులకు మోక్షం!



2లో

- వైకాపా హయాంలో పడకేసిన ప్రాజెక్టు
- 1,244 కి.మీ.కు విస్తరించింది 71 కిలోమీటర్లే
- గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వ ప్రణాళిక

# చార్మింగ్.. షాపింగ్.. హెరిటేజ్ వాకింగ్

- చార్మినార్ చెంత సుందరీమణుల సందడి
- లాడ్‌బజార్‌లో షాపింగ్.. చౌమొహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్

హైదరాబాద్: చారిత్రక చార్మినార్ పరిసరాలు అందాలభామలతో కోలాహలంగా మారాయి. నాలుగు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన నిర్మాణం వద్ద 109

తరువాయి 2లో



# ఉగ్రవాదం కొనసాగితే పాక్ అంతుచూస్తాం

- ఆపరేషన్ సిందూర్‌తో లక్ష్మణరేఖ గీశాం
- ఇక ఉగ్రదాడులకు జవాబు పక్కాగా ఉంటుంది
- మన సైనిక స్థావరాలను ఏమీ చేయలేకపోయారు
- భారత్ శాంతికాముక దేశం
- ప్రజలపై దాడిచేస్తే ఎలా స్పందించాలో తెలుసు
- ధర్మస్థాపనకు ఆయుధం పట్టడం మన సంప్రదాయం
- ఆదంపుర్ ఎయిర్‌బేస్ నుంచి మోదీ స్పష్టీకరణ
- అక్కడికి ఆకస్మికంగా వచ్చిన ప్రధాని

దిల్లీ: పాకిస్థాన్ గడ్డపై నుంచి ఉగ్రవాదం ఇకమీదటా కొనసాగినట్లయితే ఆ దేశాన్ని సర్వనాశనం చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు స్పష్టమైన లక్ష్మణరేఖ గీశామని చెప్పారు. ఎవరైనా ఉగ్రదాడి చేస్తే భారత్ జవాబిస్తుందని, అది పక్కాగా ఉంటుందని స్పష్టంచేశారు. ఇటీవలి దాడుల్లో భారత్‌కు చెందిన ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థను, పంజాబ్‌లోని ఆదంపుర్ వైమానిక స్థావరాన్ని ధ్వంసం చేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేసిన నేపథ్యంలో సరిహద్దుకు 100 కి.మీ. దూరంలో ఉన్న ఈ స్థావరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అదే రక్షణ వ్యవస్థ ముందు నిల్చొని దాయాది దేశానికి బలమైన సందేశం పంపించారు. మన

తరువాయి 2లో



# అందాల భామలకు పసందైన విందు

హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌లోని చారిత్రక చౌమొహల్లా ప్యాలెస్‌లో మిస్‌వరల్డ్ పోటీదారులు సందడి చేశారు. నిజాం వంశస్థుల రాజసింహాసనాన్ని, సైనిక సామగ్రిని ఆసక్తిగా తిలకించారు. ఈ చారిత్రక కట్టడం, ఇతర నిర్మాణాలపై తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన వీడియోను వీక్షించారు. హైదరాబాద్ వంటకాలను రుచిచూశారు. విద్యుత్ దీపాలతో ధగధగ మెరిసిపోతున్న ప్యాలెస్‌ను చూస్తూ మైమరిచిపోయారు. 72వ మిస్‌వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం పోటీదారులకు మంగళవారం రాత్రి చౌమొహల్లా ప్యాలెస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేసింది. కంటెస్టెంట్లతోపాటు ఒక్కో రంగం నుంచి 1015 మంది చొప్పున సుమారు మూడొందల మందిని ఆహ్వానించింది. ప్రస్తుత మిస్‌వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా, మిస్‌వరల్డ్ సీఈఓ జూలియా మోర్లేతోపాటు పోటీల్లో పాల్గొంటున్న ముద్దుగుమ్మలు హాజరయ్యారు. సాయంత్రం వేళ హిందుస్థానీ షహనాయి సంగీత వాయిద్యాలతో వీరికి స్వాగతం లభించింది. పాతబస్తీ సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే నృత్యరీతులతో మహిళలు ఆహ్వానం పలికారు.

*** విదేశీ రాయబారులు, వివిధ రంగాల ప్రముఖులు..**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందుకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులతోపాటు దక్షిణాఫ్రికా, గయానా, సీషెల్స్, పెరూ, వెనెజువెలా, పనామా, నేపాల్, ఇండోనేసియా, గినియా, కామెరూన్ దేశాలకు చెందిన రాయబారులు హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సికింద్రాబాద్ మిలిటరీ కళాశాల కమాండెంట్, లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వార్ష్నె, 'ఈనాడు' గ్రూప్ సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, సినీనటుడు అక్కినేని నాగార్జున, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేశ్, హీరోయిన్ శ్రీలీల, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన సతీమణి గీతతో కలిసి రాగా, మిస్‌వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా ఆయనకు అభివాదం చేశారు.

*** నగరం, ప్యాలెస్ విశిష్టతపై వీడియో ప్రజంటేషన్..**

మిస్‌వరల్డ్ పోటీదారులకు చౌమొహల్లా ప్యాలెస్, హైదరాబాద్‌లోని చారిత్రక నిర్మాణాలు, కట్టడాల విశిష్టతపై అధికారులు వీడియో ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను అందాలభామలు తిలకించారు. నిజాం వంశస్థుల రాజసింహాసనం, వారు వాడిన వస్తువులు, సైనిక సామగ్రి, వంట సామగ్రిని ఆసక్తిగా గమనించారు. పసందైన హైదరాబాదీ వంటకాలతో ఇచ్చిన విందును కంటెస్టెంట్లు, ఆహూతులు ఆస్వాదించారు. వంటకాలన్నీ చాలా బాగున్నాయన్నారు. మంచి ఏర్పాట్లు చేశారంటూ రాష్ట్ర ప్రభుత్వానికి పోటీదారులు కృతజ్ఞతలు తెలిపారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌తో హైదరాబాద్ ప్రపంచ చిత్రపటంలో నిలిచిపోతుందని హీరో అక్కినేని నాగార్జున అన్నారు.

# రూ.19 వేల కోట్లతో మెట్రో రెండోదశ మలిభాగం

(మొదటిపేజీ తరువాయి)

మెట్రో నిర్మించాలని భావించినా స్టేషన్లు చాలా ఎత్తులో నిర్మించాల్సి రావడంతో హెచ్ఏఎంఎల్ విముఖత చూపింది. జేబీఎస్ నుంచి కార్ఖానా, అల్వాల్, హకీంపేట, తూంకుంట, శామీర్‌పేట వరకు 22 కి.మీ. మెట్రో ప్రతిపాదించారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ రన్‌వే.. రహదారి పక్కనే ఉండటం, ఎలివేటెడ్‌కు రక్షణ సంస్థ అభ్యంతరం తెలపడంతో ఇక్కడ సుమారు కిలోమీటరున్నర వరకు భూగర్భంలోంచి మెట్రోని ప్రతిపాదించారు. రన్‌వే కింద నుంచి మెట్రో వెళ్లేలా డిజైన్ చేశారు. జేబీఎస్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్‌కు 24.5 కి.మీ. మేర మెట్రోని ప్రతిపాదించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆంక్షలతో ఈ మార్గంతోపాటు శామీర్‌పేట ట్రాక్‌లు కూడా జేబీఎస్ నుంచి ప్రస్తుతమున్న కారిడార్ కన్నా తక్కువ ఎత్తులో వెళతాయి. మూడు మార్గాల కూడలిగా జేబీఎస్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న సీఎం ప్రణాళికకు అనుగుణంగా ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్‌సిటీ వరకు 40 కి.మీ. మార్గం ప్రతిపాదించారు. విమానాశ్రయంలో టర్మినల్ స్టేషన్ భూగర్భంలో ఉంటుంది. ఈ మార్గంలో రావిర్యాల ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్‌లో మెట్రో వెళితే.. అక్కడి నుంచి ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలోంచి భూ మార్గంలో 18 కి.మీ. వెళ్లేలా డీపీఆర్ సిద్ధం చేశారు.

*** కేంద్ర, రాష్ట్ర సంయుక్త ప్రాజెక్టుగా..**

రెండోదశ రెండో భాగాన్ని సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టుగా చేపట్టేలా డీపీఆర్ రూపకల్పన చేశారు. అంచనా వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, కేంద్ర ప్రభుత్వం 18 శాతం భరించేలా ప్రతిపాదించారు. 48 శాతం బ్యాంకుల నుంచి రుణాలు, మిగిలిన 4 శాతం పీపీపీలో సమకూర్చుకునేలా డీపీఆర్ రూపొందించారు.

# మూడు నెలల్లోగా ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి)

ఆదాయార్జన శాఖలను ఆదేశించారు. ఇందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ సేవలను విస్తృతంగా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు ఏఐ బృందం తప్పకుండా ఉండాలన్నారు. పన్ను చెల్లింపుదారులకు ఏఐ టూల్ ద్వారా సేవలందించేలా 3 నెలల్లోగా ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 'బంగారం అత్యధికంగా కొంటున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ.. పన్ను ఆదాయం ఆ స్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టాలి. కర్ణాటక, తమిళనాడుల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే, రాష్ట్రంలో ఎందుకు తక్కువగా వస్తుందో పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలి. నెలవారీ లక్ష్యాలు అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలి. పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా తెచ్చి రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గర నుంచి అమ్మకాల వరకు రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలి. రాబడి పెంచుకునే మార్గాలను అన్వేషించాలి. కేంద్ర సాయం, అప్పులు ప్రాథమిక దశలో నిలబడేందుకే ఉపయోగపడతాయి. ఒకటి, రెండు శాఖలు ఏడాది కాలంలో అనుకున్నంత పురోగతి సాధించలేదు. రూ.వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి మాత్రమే సొంతం. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి, వాటి విలువ ఎంతన్నది లెక్కించి, అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలి' అని సీఎం ఆదేశించారు.

**రూ.1.34 లక్షల కోట్ల రాబడి లక్ష్యం**

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 2025 26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. ఇది గత ఏడాది కంటే 29% ఎక్కువన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ శాఖల ఆదాయంలో తగ్గుదల ఉందని, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో రాబడి పెరిగిందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చిందని వివరించారు. 202425లో ఇదే కాలానికి కేంద్రం నుంచి వచ్చిన రూ.17,170 కోట్ల కంటే ఇది 29 శాతం తక్కువని వెల్లడించారు. కొత్త ఎక్సైజ్ పాలసీతో పెరిగిన ఆదాయం: 'రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీతో ఆదాయంలో వృద్ధి నమోదైంది. గత నెలలో రూ.2,116 కోట్ల రాబడి వచ్చింది. 202425లో రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం రూ.28,842 కోట్లు వచ్చింది. ఇది అంతకుముందు ఏడాది కన్నా 14.84% ఎక్కువ. ఈ ఏడాది రూ.33,882 కోట్ల రాబడి అంచనా వేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలతో పోల్చుకుంటే ఏపీలో ఎక్సైజ్ ఆదాయం ఇప్పటికీ తక్కువగానే ఉంది' అని ఆ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు.

# ఉగ్రవాదం కొనసాగితే పాక్ అంతుచూస్తాం

(మొదటిపేజీ తరువాయి)



దేశానికి చెందిన సైనిక స్థావరాల్లో ఏ ఒక్కదానికి కూడా పాక్ నష్టం కలిగించలేక పోయిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక దళాలను ఉద్దేశించి తొలిసారిగా ప్రసంగించిన ఆయన.. వాటి సేవల్ని కొనియాడారు. మన దళాలు సాధించింది అద్భుతమైన, ఊహకు అందని గొప్ప విజయమని శ్లాఘించారు. త్రివిధ దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని చెప్పారు.

**ఆకస్మికంగా వచ్చి.. భుజం తట్టి..**

ముందస్తు ప్రకటన చేయకుండా వైమానిక స్థావరంలో దిగిన మోదీ అక్కడ కలియతిరిగారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి వారి భుజం తట్టారు. తాము చేపట్టిన ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. అంతా కలిసి 'భారత్ మాతాకీ జై' అని నినాదాలిచ్చారు. త్రిశూలంతో కూడిన పశ్చిమ వాయుస్థావర టోపీని ఆయన ఈ సందర్భంగా ధరించారు. ''అప్రమత్తంగా ఉండండి. ఇది సరికొత్త భారతదేశం. ఈ దేశం శాంతిని కోరుకుంటోంది. కానీ మన ప్రజలపై దాడిచేస్తే పోరాట క్షేత్రంలో శత్రువును ఎలా మట్టి కరిపించాలో కూడా భారత్‌కు తెలుసు. ఆపరేషన్ సిందూర్ సాధారణమైనది కాదు. మన విధానం, ఉద్దేశం, నిర్ణయాత్మక సామర్థ్యాల కలయిక అది. తమకు పాక్ సైన్యం రక్షణ కల్పిస్తుందని ఉగ్రవాదులు అనుకున్నారు. మన త్రివిధ దళాలు మాత్రం ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశమనేది లేదని చాటిచెప్పాయి. ముష్కరుల్ని వారి రహస్య స్థావరాల్లోనే అంతమొందిస్తాం. తప్పించుకునే అవకాశమే ఇవ్వం. అమాయకుల్ని చంపితే విధ్వంసం సృష్టించి నాశనం చేస్తాం'' అని ప్రకటించారు.

**ఉదయాన్నే మీ దర్శనానికి వచ్చాను**

సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) వంటి కేంద్ర సాయుధ పోలీసు బలగాల సేవల్ని కూడా మోదీ ప్రశంసించారు. ''మీ దర్శనం కోసం ఉదయాన్నే వచ్చాను. యోధులైన మీరంతా ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశారు. భారతదేశ పరాక్రమం గురించి కొన్ని దశాబ్దాల తర్వాత కూడా ఏ చర్చ జరిగినా మీరు, మీ సహచరులు ఓ ముఖ్యమైన అధ్యాయంగా నిలిచిపోతారు. ప్రస్తుత, భవిష్య తరాలకు మీరు స్ఫూర్తి'' అంటూ వారికి సెల్యూట్ చేశారు.

**వారికి ఇక నిద్రలేని రాత్రులే**

''భారతీయ డ్రోన్లు, క్షిపణుల వేగం, కచ్చితత్వాలను చూసి నిర్ఘాంతపోయిన పాక్‌కు ఇక నిద్రలేని రాత్రులే. ఘర్షణ సమయంలోనూ పౌర విమానాలను వారు నడిపినా వాటికి ఏమాత్రం హాని కలిగించకుండా శత్రువుల్ని మన సేనలు అంతమొందించాయి. ఉగ్రస్థావరాలు, వైమానిక స్థావరాలను నాశనం చేయడమే కాకుండా వారి దురుద్దేశాలు, దుస్సాహసాలనూ ఓడించాం. ఆదంపుర్ సహా మన ఎయిర్‌బేస్‌లపై దాడికి పాక్ ఎన్నో ప్రయత్నాలు చేసింది. మన గగనతల రక్షణవ్యవస్థ బలంగా ఉండటంతో అవన్నీ విఫలమయ్యాయి. పాక్ చేసే అణ్వాయుధ బెదిరింపులకు మనం భయపడేది లేదు. ఎలాంటి కవ్వింపులకు పాల్పడినా దానికి తగ్గ స్థాయిలోనే జవాబు ఉంటుంది. దేశీయంగా తయారైన ఆకాశ్ క్షిపణులతో పాటు అధునాతన ఎస్400లు మనకు బలమైన రక్షణ కవచాలు. శత్రువును అవి తుత్తునియలు చేస్తాయి. మన అధునాతన సాంకేతికత ముందు పాక్ బలాదూర్. గత దశాబ్దకాలంలో ప్రపంచంలోనే ఉత్తమ సాంకేతికతలను మన సైనిక బలగాలకు సమకూర్చాం. భారత్ మాతా కీ జై అనే నినాదానికి ఉన్న ప్రాధాన్యం మన శత్రువులకు అర్థమైంది. ఇదొక నినాదం మాత్రమే కాదు దేశం కోసం ప్రాణత్యాగాలకు సిద్ధమన్న మన సైనికుల ప్రతిజ్ఞ! మన డ్రోన్లు, క్షిపణులు వెళ్లి శత్రువులకు తగలగానే వారికి కూడా ఈ నినాదం వినిపించింది'' అని చెప్పారు.

**ఇదో ప్రత్యేక అనుభవం**

''ఈ ఉదయం ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారు'' అని 'ఎక్స్' వేదికగా మోదీ తెలిపారు. వారితో కలిసి తీసుకున్న చిత్రాలను పంచుకున్నారు. చెక్కు చెదరకుండా ఉన్న ఎస్400 రక్షణ వ్యవస్థ దీనిలో కనిపించింది.

## 'ఎన్‌డీబీ' పనులకు మోక్షం!

అమరావతి: న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) రుణంతో చేపట్టిన రోడ్ల విస్తరణ ప్రాజెక్టును గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మండల కేంద్రాల మధ్య, వాటి నుంచి జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేసే ఏకవరుస రహదారులను రెండు వరుసలుగా విస్తరించే ఈ ప్రాజెక్టును కుదించడంతోపాటు వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఎన్‌డీబీ నుంచి రెండో విడత అడ్వాన్స్ తీసుకొని, వేగంగా పనులు చేసే గుత్తేదార్లకు చెల్లింపులు చేయడంపైనా దృష్టిపెట్టింది. ఈ ప్రాజెక్టులో వైకాపా ప్రభుత్వ తీరుతో 2021 నుంచి మొన్నటి వరకు తొలి విడతలో 1,244 కి.మీ. విస్తరించాల్సి ఉండగా.. కేవలం 71 కి.మీ. మేర మాత్రమే పనులు చేయగలిగారు.

**రెండేళ్లలో పూర్తికావాలి**

ఈ ప్రాజెక్టు రూ.6,400 కోట్లతో మంజూరైంది. తొలి విడత రూ.3,014 కోట్లతో 1,244 కి.మీ. మేర విస్తరణ పనులు చేపట్టారు.

గుత్తేదార్లతో ఒప్పందాలు చేసుకుని 2021 మార్చిలో పనులను అప్పగించారు.

గతేడాది జగన్ సర్కారు దిగిపోయే నాటికి ఉమ్మడి 13 జిల్లాల్లో కలిపి కేవలం 71 కి.మీ. మాత్రమే విస్తరించగలిగారు.

ఎన్‌డీబీ రుణ అడ్వాన్స్‌గా రూ.230 కోట్లు విడుదల చేయగా, ఆ సొమ్మును కూడా వైకాపా ప్రభుత్వం ఆలస్యంగా చెల్లించింది. రాష్ట్రవాటా 30 శాతం నిధులు వెచ్చించలేదు.

2023 మార్చి నాటికి పూర్తికావాల్సిన ప్రాజెక్టు పురోగతి లేకుండాపోయింది.

**కూటమి ప్రభుత్వంలో చెల్లింపులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. గుత్తేదార్లకు రాష్ట్రవాటా నిధుల నుంచి రూ.200 కోట్లు చెల్లించింది. వాస్తవానికి ఎన్‌డీబీ ఇచ్చిన రుణ అడ్వాన్స్‌ను బట్టి చూస్తే.. రూ.100 కోట్లు చెల్లిస్తే చాలు. కానీ, బకాయిలు ఎక్కువ ఉండటంతో మరో రూ.100 కోట్లు అదనంగా చెల్లించింది. కొంతకాలం కిందట సీఎం వద్ద నిర్వహించిన సమావేశంలో ఈ ప్రాజెక్టును కుదించి, త్వరగా పూర్తిచేయాలని నిర్ణయించారు. మొదటి విడతకే పరిమితం చేసి, 1,244 కి.మీ.లకు బదులు, 910 కి.మీ.లే విస్తరించనున్నారు. పనులు మొదలవ్వని రోడ్లను ప్రాజెక్టు నుంచి తప్పించారు. తొలి దశ అంచనా వ్యయం రూ.3,014 కోట్లు కాగా, దాన్ని రూ.1,761 కోట్లకు తగ్గించారు. గతంలో 71 కి.మీ. పనులు చేయగా, మిగిలిన 839 కి.మీ.లు పూర్తిచేసేందుకు కార్యాచరణ ఆరంభించారు.

**రెండో విడత అడ్వాన్స్‌కు ప్రతిపాదనలు**

ఎన్‌డీబీ నుంచి రెండోవిడత రుణ అడ్వాన్స్ కోసం ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రూ.500 కోట్ల వరకు అడ్వాన్స్‌గా ఇస్తే, పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఈ ప్రతిపాదనలు.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖకు వెళ్లి, దాన్నుంచి ఎన్‌డీబీకి చేరతాయి. ఎన్‌డీబీ కొన్ని ఆడిట్ వివరాలు కోరింది. అవన్నీ అందజేస్తే రెండో విడత అడ్వాన్స్ అందనుంది. ఆ నిధులొస్తే.. రహదారుల విస్తరణ పనులు వేగవంతం కానున్నాయి.

## చార్మింగ్.. షాపింగ్.. హెరిటేజ్ వాకింగ్



(మొదటిపేజీ తరువాయి)

దేశాల అందగత్తెలు సందడి చేశారు. మిస్ వరల్డ్ 2025 పోటీదారులు హైదరాబాద్‌లోని అద్భుత నిర్మాణమైన చార్మినార్‌ను మంగళవారం సాయంత్రం సందర్శించారు. అనంతరం లాడ్‌బజార్ మీదుగా చౌమొహల్లా ప్యాలెస్ వరకు నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్నారు. తొలుత సాయంత్రం 5 గంటల ప్రాంతంలో సుందరీమణులు చార్మినార్ వద్దకు చేరుకోగా అరబ్బీ మార్ఫా వాయిద్యాల సందడితో రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. అక్కడ అందగత్తెలతో ప్రత్యేక ఫొటోషూట్ నిర్వహించారు. అనంతరం వారు చార్మినార్‌లోకి వెళ్లి అరగంటకు పైగా ఉన్నారు. దాని అందాలను వీక్షించడంతోపాటు నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కట్టడం విశిష్టత, చారిత్రక నేపథ్యాన్ని ఇన్‌టాక్ నిర్వాహకులు, పర్యాటక శాఖ గైడ్‌లు వివరించారు. కళా నైపుణ్యానికి మంత్రముగ్ధులై.. చార్మినార్ నుంచి చుడీబజార్ (లాడ్ బజార్) మీదుగా చౌమొహల్లా ప్యాలెస్ వరకు 40 నిమిషాలు హెరిటేజ్ వాక్‌లో సందడి చేశారు. చుడీబజార్‌లో గాజులు, ముత్యాలహారాలు, ఇతర అలంకరణ వస్తువులను ఆసక్తిగా గమనించారు. గాజులు ఇతర కళా నైపుణ్యాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారు. కొందరు గాజుల తయారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. వ్యాపారులు అతిథులకు గులాబీ పూలు ఇచ్చి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఎంపిక చేసుకున్న గాజులు ఇతర అలంకరణ వస్తువులకు డబ్బులు తీసుకునేందుకు నిరాకరించారు. చార్మినార్, లాడ్‌బజార్ ప్రత్యేకతలను వారి వారి దేశాల్లో చాటాలని పోటీదారులను వ్యాపారులు కోరారు. ముద్దుగుమ్మలు వచ్చే సమయంలో దుకాణదారులు మినహా జన సంచారం లేకుండా పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. ఫొటోషూట్.. ప్రత్యేక డ్రెస్‌కోడ్ అందాలభామలను అమెరికాకరేబియన్ దేశాలు, ఆఫ్రికా, ఐరోపా, ఆసియాఓషియానా దేశాలుగా విభజించి ఫొటోషూట్‌లో పాల్గొనేలా చేశారు. ఈ పర్యటన సందర్భంగా సుందరాంగులకు ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను సూచించారు. లాంగ్ ఈవెనింగ్ ఫ్రాక్‌తోపాటు భుజాలు, మోచేతి వరకు కవర్ అయ్యేలా దుస్తులు, ఫ్లాట్ షూలు ధరించి పాల్గొన్నారు.

## క్షిపణి వేగంతో బీడీఎల్, మిధానీ షేర్లు

(మొదటిపేజీ తరువాయి)

అధికంగా వినియోగించారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులతో పాటు రష్యా నుంచి తెచ్చుకున్న ఎస్ 400 రక్షణ వ్యవస్థతో పాటు సొంతంగా అభివృద్ధి చేసిన ఆకాశ క్షిపణి రక్షణ వ్యవస్థలూ సమర్థంగా వ్యవహరించడంతో.. పొరుగుదేశం కాళ్లబేరానికి రాక తప్పలేదు. దేశీయంగా రక్షణ పరికరాల ఉత్పత్తిని మరింత పెంపొందిస్తామని ప్రధానమంత్రి పేర్కొన్న అనంతరం, స్టాక్‌మార్కెట్లో రక్షణ రంగ కంపెనీల షేర్లకు మదుపర్ల నుంచి భారీ మద్దతు లభించింది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్), మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధానీ) షేర్ల ధరలకు రెక్కలు వచ్చాయి. మంగళవారం స్టాక్‌మార్కెట్లో బీడీఎల్ షేరు 11%, మిధానీ షేరు 4% పెరిగాయి. బీడీఎల్ షేరు 4 రోజుల్లోనే దాదాపు రూ.300 పెరిగి, రూ.1,750 స్థాయికి వచ్చింది. బీఎస్ఈలో మంగళవారం గరిష్ఠంగా రూ.1768 ధర పలికినా, చివరికి రూ.175 (11.16%) లాభంతో రూ.1745 ముగింపు ధర నమోదు చేసింది. మిధానీ షేరు కూడా రూ.11.35 (3.44%) లాభంతో రూ.341.30 ముగింపు ధర పలికింది.

# జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది

*** సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు భావజాలం విస్తరిస్తోంది, ఇది పేదవర్గాలు, కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి మలిచే భాధ్యతను సీపీఐ స్వీకరిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోనే తాటపల్లి రెసిడెన్సీలో మంగళవారం జరిగిన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. న్యాయాధిపతులు మొదలు బూర్జువా పార్టీలు, మతోన్మాదులు సైతం కమ్యూనిస్టు భావజాల ప్రకటనలు, ప్రసంగాలు చేయని తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. మతోన్మాదం, ఉగ్రవాదం రెండు సమాజ పురోభివృద్ధికి విఘాతమని, ఈ రెండు అంతమైతేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సిందూర్ యుద్ధంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ చేసిన వ్యాఖ్యలపై గగ్గోలుపెట్టిన కాశాయిముఖా ట్రంప్ సూచనతో యుద్ధం ఆపేస్తే నోరుమీదపరెందుకని ప్రశ్నించారు. దేశ పాలన ట్రంప్ కనుసన్నల్లో నడుస్తోందని ఆరోపించారు. పెహల్గాం యాత్రికుల చావు, ఉగ్రదాడిని ఎన్నికల్లో సీట్లు పెంచుకోవడానికి మాత్రమే మోడీ ఉపయోగించుకున్నాడని, దేశంపై ప్రేమ కాదన్నారు. దోపిడీ వర్గాలు వున్నంతకాలం, సంపదలో వ్యత్యాసాలు వున్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం ప్రజాపోరాటాలు నిర్మించడం ద్వారానే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల్లో అడుగిడిన సందర్భంగా ప్రతి గ్రామంలో, బస్తీలో సీపీఐ వందేళ్ల జెండా ఎగిరే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రెండు నెలల్లో శాఖా, మండల మహాసభలు పూర్తి చేసుకొని జిల్లా, రాష్ట్ర మహాసభలకు సిద్ధం కావాలని సూచించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. మిరియాల రంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సరెడ్డి పుల్లారెడ్డి, కె సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్ డి సలీం, కామటం వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్ర కుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లక్కినేని సత్యనారాయణ,భాగం మాధవరావు, సీనియర్ న్యాయవాదులు,పట్టాభి,వై బాబురావు, రమేష్ కుమార్ మక్కడ్,ఆర్ విజయకుమార్, మనుబోతుల సత్యనారాయణ,వై వి రామారావు, మునిగడప వెంకటేశ్వర్లు, ఉప్పుశెట్టి సునీల్,కోటా దేవదానం,వెల్లంకి వెంకటేశ్వరావు, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

*** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మంగళవారం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని ఆయన కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## పూర్తి స్థాయిలో మౌళిక వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలి

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : పూర్తి స్థాయిలో మౌళిక వసతులను కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జీడిమెట్ల డివిజన్ "వైష్ణోయ్ ఎంక్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ముందుగా వైష్ణోయ్ ఎంక్లేవ్ నూతన సంక్షేమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు సంక్షేమ సంఘ సభ్యులు ప్రజా ప్రతినిధులు, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. ఇప్పటికే కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడం జరిగిందని, కాలనీలో నెలకొని ఉన్న సమస్యలపై ఫోన్ లో మాట్లాడి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైష్ణోయ్ ఎంక్లేవ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు రంగు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎంపీఆర్ చంద్రశేఖర్, కోశాధికారి కె.రాకేష్, ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, బి.కె.గౌడ్, సంయుక్త కార్యదర్శి ఏ.నాగరాజు, ఎం.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె.పాండే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దడిగె ఎల్లయ్యకు ఘన నివాళి

ఆలేరు మోటకొండూరు, ప్రజాస్ఫూర్తి : ఆలేరు నియోజక వర్గం లో ముటకొండూర్ మండలం మాటూరు గ్రామంలోని బి.ఆర్.ఎస్ నాయకులు దడిగె సత్యనారాయణ తండ్రి దడిగె ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు ఈ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్,టీఎస్ సిఏబి గొంగిడి మహేందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బిస కృష్ణంరాజు యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ , గునగంటి బాబురావు మండల ప్రముఖ బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన

జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ నందు నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన , నాభీశిలా (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయ ఉంటే అన్ని సమకూరుతాయని, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. అనంతరం భూదేవి హిల్స్ లో నిర్వహించిన నాభీశిలా (బొడ్రాయి) ప్రతిష్టాపనలో బొడ్రాయికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్, తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్యనారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనేయులు, నాగరాజు, ముంతాజ్, , బ్రహ్మానంద చారి,నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాడర్ స్కీమ్ సంక్షేమ పథకాలు సింగరేణిలో అమలు చేయాలి

*** బిజేపీ రాష్ట్ర నాయకులు సూర్యవంశీ శుక్లాల్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కోల్ ఇండియాలో అమలవుతున్న క్యాడర్ స్కిమ్ సంక్షేమ పథకాలు వాటన్నిటిని సింగరేణిలో కూడా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సూర్యవంశీ శుక్లాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా బొగ్గు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫామ్ ,అలవెన్స్ ,రెండు జతల బట్టలకు గాను సంవత్సరానికి ఒక్కొక్క కార్మికునికి 12,500 చెల్లిస్తున్నందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కోల్ ఇండియా లో మెల్ ఫిమేల్ ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లిస్తున్నారుత రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వాటిని సింగరేణిలో అమలు చేయించాలన్నారు. పక్క రాష్ట్రంలో సింగరేణి నైని బొగ్గు బ్లాకులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చొరవతో నైని బొగ్గు బ్లాకులు అనుమతులు మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు ఇట్టి విషయాన్ని కార్మిక వర్గం గుర్తించాలి అన్నారు. బొగ్గు పరిశ్రమల యాజమాన్యం



కార్మికులను 44 చట్టాలతో అనేకమైన ఇబ్బందులకు గురి చేస్తుంటే అటువంటి బ్రిటిష్ కాలం నాటి నల్ల చట్టాలను రద్దు చేసిన ఘనత బిజెపి పార్టీ ఇదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 15 నెలలు కావస్తున్నా సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు గ్యారంటీలు ఏ ఒకటిని కూడా అమలు చేయలేదన్నారు. మేధావి వర్గం ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని ఏమీ మాట్లాడటం లేదన్నారు. సింగరేణిలో గుర్తింపు ప్రతినిధి సంఘాల నాయకులు కార్మికుల గోడు పట్టించుకోవడం లేదన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారి, ఎన్టీఆర్ నగర్ ఉషముళ్ళపూడి రోడ్డు లో పలుచోట్ల వరదనీరు రోడ్డు పై ప్రవహించడంతో వాహనదారులకు ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం అక్కడకు చేరుకుని జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో వరద నీటిని క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నుండి రోడ్లపై ప్రవహిస్తున్న వరదనీటిని వెంటనే సిబ్బందితో తొలగించడం జరిగిందని తెలిపారు. ప్రదాన రహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరిగిందని అన్నారు. అకాల వర్షాలతోఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు గాని, తనకు గాని, మా కార్యాలయంలో సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జీహెచ్ఎంసీ అధికారులు , మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి సిబ్బంది, ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తాం

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ వాసులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలో మిగిలిపోయి ఉన్న సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సుభాష్ నగర్ డివిజన్ లోని అన్నీ కాలనీలలో అభివృద్ధి పనులను దాదాపు పూర్తి చేశామని, ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే ప్రణాళికలు రూపొందింపచేసి త్వరలోనే చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుమ్మరి చందు, భీమ్ రాజ్, మస్తాన్, గిరి, మున్నా, మహేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ లు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరిచామన్నారు. చేసిన అభివృద్ధిని చూసే తనను మూడవ సారి భారీ మెజారిటీ తో గెలిపించిన మీకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని, రానున్న రోజుల్లో కూడా భూదేవి హిల్స్ తో పాటు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, విఠల్, శశిధర్, జైహింద్, తిరుమల్ రెడ్డి, మల్లా చారి, తిరుపతి, దినేష్, సత్యనారాయణ, మెట్ల శ్రీను, ఎర్ర లక్ష్మయ్య, బ్రహ్మానంద చారి, మహంకాళి, వెంకటేష్, అజం, ప్రభాకర్, ఆంజనేయులు, నాగరాజు, ముంతాజ్, నవీన్, రాజు, సురేష్, మధు, సోమయ్య, తారా సింగ్, మహిళా నాయకురాలు త్రివేణి, మంజుల, పార్వతీ, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, భూదేవి హిల్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ స్థలంలో వెంచర్ కు అక్రమ రోడ్డు..

* రూ.కోట్ల విలువైన భూమిని కాజేసేందుకు కుట్ర..
* మొద్దు నిద్రలో అనుమతులిచ్చిన జిహెచ్ఎంసి..
* తప్పుడు పత్రాలతో అనుమతులు పొందిన బడా నిర్మాణ సంస్థ
* హౌసింగ్ బోర్డు భూమిని రోడ్డుగా చూపించి అనుమతులు.
* చెరువు బఫర్ జోన్ లోనే నిర్మాణ అనుమతులిచ్చిన జిహెచ్ఎంసి..
* కాసులకు కక్కుర్తి పడి సహకరిస్తున్న అవినీతి అధికారులు
* చేతులు మారిన కోట్ల రూపాయలు.

**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూముల విలువ ఆకాశాన్ని తాకడంతో ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేసే పరిస్థితి ఏర్పడింది. అధికార బలం, ఆర్థిక బలంతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడానికి కొందరు ఎంతకైనా తెగిస్తున్నారు. బడా నిర్మాణ సంస్థల సైతం అవినీతి అధికారులకు కావలసినంత లంచం ఇచ్చి తమ అనుకూలంగా అనుమతులు తీసుకుంటున్న సంఘటనలు కొక్కొల్లు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ భూములను ఓ బడా నిర్మాణ సంస్థ తమ వెంచర్ కు రోడ్డుగా చూపించారు. మరో ముగ్గురు అపార్ట్మెంట్ల నిర్మాణదారులు సైతం ఇదే పద్ధతిని అనుసరిస్తూ జిహెచ్ఎంసి నుండి నిర్మాణం అనుమతులు తీసుకున్నారు. నిర్మాణ అనుమతుల విషయంలో జరిగిన కొన్ని అవకతవకలపై " ప్రజాస్ఫూర్తి దిన పత్రిక " ప్రత్యేక కథనం.**




**(ప్రజాస్ఫూర్తి, కూకట్ పల్లి )**

కూకట్ పల్లి, ముద్ర :: నిలువ నీడ లేక తల దాచుకోవడానికి చిన్న గుడిసె వేసుకుంటే అక్రమమంటూ హడావిడి చేసే అధికారులు బడా బాబులకు, బడా నిర్మాణ సంస్థల కోసం మాత్రం ఎర్ర తివాచీ పరుస్తున్నారు. కొందరు అవినీతి అధికారులు కాసులకు కక్కుర్తి పడి బడా నిర్మాణ సంస్థలకు అనుకూలంగా అనుమతులు ఇస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. కోట్లు విలువ చేసే కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని అప్రోచ్ రోడ్డుగా చూపించి తప్పుడు పత్రాలతో భారీ నిర్మాణ సంస్థ నిర్మాణ అనుమతులు తీసుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ వైపు చెరువు బఫర్ జోన్, మరో వైపు అసలు లేని రోడ్డును చూపిస్తూ నిర్మాణ అను మతులకు దరఖాస్తు చేసుకున్న బడా నిర్మాణ సంస్థ కు జీహెచ్ఎంసీ అధికారులు అందిన కాడికి దండుకొని అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తోంది. హౌసింగ్ బోర్డు అధికారులు తమ హౌసింగ్ బోర్డు స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుంటే రోడ్డుపై ఫెన్సింగ్ ఏర్పాటు ఏంది...? అని బడా నిర్మాణ సంస్థ నిర్వాహకులు అడ్డుకున్నారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

హౌసింగ్ బోర్డు భూమిని 40 ఫీట్ల రోడ్డుగా చూపిస్తూ బడా నిర్మాణ సంస్థతో పాటు అక్కడే గతంలో నిర్మించిన మూడు అపార్ట్మెంట్ బిల్డర్లు, తాజాగా నిర్మిస్తున్న భారీ ప్రాజెక్టు నిర్మాణ దారులు జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు పొందినట్లు తెలియడంతో ఆశ్చర్య పోవడం హౌసింగ్ బోర్డ్ అధికారుల వంతైంది.

### * హౌసింగ్ బోర్డు స్థలాన్ని రోడ్డుగా చూపించి అనుమతులు

మూసాపేట్ సర్కిల్ పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ ఖైత్లాపూర్ సమీపంలో హౌసింగ్ బోర్డు




శాఖకు సంబంధించిన స్థలాన్ని గౌతమ్ సాయి నిర్మాణ సంస్థ రోడ్డుగా చూపిస్తూ నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేసుకుంది.

ఫైల్ నంబర్ (003143/ జీహెచ్ఎంసీ/1543/ జేపీఎల్ 1/2023బీపీ) సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో సెల్లార్, స్టిల్ట్, 5 ఫ్లోర్లుగా 5 బ్లాకుల నిర్మాణానికి 2023, మార్చిలో దరఖాస్తు చేసుకుంది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు ఏప్రిల్ 2024లో అనుమతులు మంజూరు చేశారు. సదరు నిర్మాణ సంస్థ తమ వెంచర్ లో నిర్మాణ పనులు ప్రారంభించి ఏడాది పూర్తయింది. ఇదిలా ఉండగా తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు తమ భూములను పరిరక్షించుకునేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఖైత్లాపూర్ సమీపంలోని సర్వే నంబర్ 911, 912/ పీ, 913/పీ, 940, 944/ పీ. 941/ఫీ. 936, 990, 993, 926, 930.934, 939.935,971, 925 సర్వే నంబర్లలో లేఔట్ వేయకుండా మిగిలిన సుమారు 37 ఎకరాల భూమిని పరిరక్షించేందుకు ప్రీఫ్రా బికేటెడ్ వాళ్లతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం సర్వే నంబర్ 939లో భూ మిలో ఫెన్సింగ్ ఏర్పాటు పనులను గౌతమ్ సాయి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు అడ్డుకున్నారు. రోడ్డుకు అడ్డంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ఏంటని ప్రశ్నించడంతో హౌసింగ్ బోర్డు అధికారులు అవాక్కయ్యారు. తమ భూమిని రోడ్డుగా చూపించి సదరు నిర్మాణ సంస్థతో పాటు గతంలో సమీపంలో నిర్మించిన మూడు అపార్ట్ మెంట్ బిల్డర్లు జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఇదిలా ఉండగా నిర్మాణ సంస్థతో పాటు, గరుడ రెసిడెన్సి అపార్ట్మెంట్ వాసులు కొందరు హైకోర్టును ఆశ్రయించి ఫెన్సింగ్ నిర్మాణ పనులను నిలిపి వేయాలని అప్పీలు చేశారు. దీంతో హైకోర్టు ఈ నెల 29 వరకు స్టే విధించింది.

### * మొద్దు నిద్రలో అనుమతులా...? లేక అందిన కాడికి దండుకుని...ఆ పై

మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ఖైత్లాపూర్ సమీపంలోని సర్వే నంబర్ 988, 991లలోని సుమారు మూడు ఎకరాల స్థలంతో పాటు పక్కనే ఉన్న 937/ఏ. 938/ఏ సర్వే నంబర్లలో నిర్మాణాలు పూర్తయిన రెండు అపార్టుమెంట్లు, చివరి దశ నిర్మాణంలో ఉన్న ఒక అపార్ట్మెంట్ కు జీహెచ్ ఎంసీ అధికారులు నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. కనీసం ఫీల్ విజిట్ చేయకుండా స్థానిక రాజకీయ పలుకుబడి, మామూళ్ల మత్తులో అనుమతులు జారీ చేసినట్లు అర్థమవుతున్నది. హౌసింగ్ బోర్డు శాఖకు చెందిన భూమిని 40 ఫీట్ల రోడ్డుగా చూపించగానే కండ్లు మూసుకొని అధికారులు అనుమతులు మంజూరు చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటో..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### * కాముని చెరువు బఫర్ జోన్ లోనే నిర్మాణానికి అనుమతులు

ఖైత్లాపూర్ లోని కాముని చెరువు బఫర్ జోన్ పరిధిలో సర్వే నంబర్ 988, 991లు ఉన్నట్లు రికార్డుల్లో ఉండగా జీహెచ్ఎంసీ అధికారులు కనీసం చెరువును పరిశీలించకుండా అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తుంది. చెరువు బఫర్ జోన్ లో నిర్మాణ సంస్థ నిర్మాణ పనులు చేపడుతుంటే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇప్పటి వరకు అటు వైపు కన్నెత్తి చూడక పోవడం పట్ల పలు అనుమానాలకు కలుగుతున్నాయి. ఓ వైపు బఫర్ జోన్, మరో వైపు హౌసింగ్ బోర్డు భూమిని కబ్జా చేసిన గౌతమ్ సాయి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ నిర్మాణ సంస్థకు జీహెచ్ఎంసీ అధికారులు నిర్మాణ అనుమతులు ఇవ్వడంపై నియోజకవర్గంలో స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.




### * హైడ్రా ఎక్కడ...? భయమే లేని బడా నిర్మాణ సంస్థ

ఓ వైపు ప్రభుత్వ ఆస్తులను కాపాడుతాం, చెరువులను పరిరక్షిస్తామంటూ హైడ్రా అధికారులు తమ దూకుడు పెంచి నగరంలో పలు చోట్ల కూల్చివేతలు చేపడుతున్నప్పటికీ ఖైత్లాపూర్ లో హైడ్రా అధికారులు కనుచూపు మీద కూడా కనిపించకపోవడం విచారకరం.

మూసాపేట్ సర్కిల్ పరిధిలో ఏకంగా ప్రభుత్వ రంగ శాఖ అయిన హౌసింగ్ బోర్డు భూమినే కబ్జా చేసి నిర్మాణ అనుమతులు పొందడం చూస్తుంటే హైడ్రా భయం కనిపించడం లేదా..? లేక హైడ్రా తమను ఏమీ చేయలేదన్న ధీమాలో సదరు నిర్మాణ సంస్థ ఉందా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాముని చెరువు బఫర్ జోన్లో నిర్మాణం, హౌసింగ్ బోర్డు భూమిని కబ్జా చేసిన గౌతమ్ సాయి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ నిర్మాణ సంస్థపై హైడ్రా అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.






# ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండేలా ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టాలి

*** సామాజిక కార్యకర్త,పర్యావరణ రక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్**





కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండేలా ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టాలని సామాజిక కార్యకర్త,పర్యావరణ రక్షకుడు కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు. ఇంట్లో ఇంకుడు గుంతలు పునరుద్ధరిస్తున్న పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోలా రవీంద్ర ముదిరాజ్ తన ఇంట్లో 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నూతనంగా కంకర ఇసుకతో పునః నిర్మాణం చేసి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామజిక బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలన్నారు. భవిష్యత్తులో వర్షపు నీరే జీవనాధారం కావున ఇంకుడు గుంత ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చి లేఔట్ లు చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తేనే వారికి హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో 3000 అడుగులు వేసిన మూడు చుక్కల నీరు రాని పరిస్థితి కలుగుతుందని కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్న చెరువుల పూడికలు తీసి లోతు పెంచాలన్నారు. ఇంకుడు గుంత ఉంటేనే మెట్రో వాటర్ వర్క్స్ శాఖ నీరు పంపే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని,తదుపరి ప్రతి ఒక్కరు కూడా ఇంకుడు గుంత తీసే విధంగా అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరం అంతా సీసీ రోడ్లు మయం వర్షం పడితే భూమిలోకి నీరు పోయే పరిస్థితి లేదని, ఉన్న చెరువులు కొన్ని మాయమైన వున్నా చెరువులలో ప్లాస్టిక్ చేరి వర్షపు నీరు ఇంకాకుండా గిన్నెలా ఉన్నా చెరువులలో ఉన్న పూడికను తొలగించి లోతు చేసినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఇళ్ల రిజిస్ట్రేషన్, ప్లాట్ల రిజిస్ట్రేషన్ కానీ ఇంకుడు గుంతలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను సవరించాలన్నారు. నూతనంగా ప్లాటింగ్ చేసేవారు తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉంటేనే లేవటకు హెచ్ఎండిఏ అనుమతి ఇవ్వాలని ఆయన అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగానే కాకుండా సామాజిక పరంగా కూడా భారీ ఎత్తున చేపట్ట గలిగితే సరైన ప్రతి ఫలము పొందగలరన్నారు. వర్షపు నీటిని వృధాగా పోనీయకుండా ఎక్కడికక్కడ ఆ జలాలను ఇంకుడు గుంతల లోనికి చేర్చగలిగితే భూగర్భ జల మట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఆరుబయట, ఇళ్ల ప్రహరీ లోపల, బోర్ల చుట్టు పక్కల ఇంకుడు గుంటల నిర్మాణం చేపడితే భూగర్భ జలం పెరుగుతుందన్నారు. ఏటేటా తగ్గిపోతున్న భూగర్భ జలమట్టం వృద్ధికి ఇంకుడు గుంటలే శరణ్యమన్నారు. వీటి నిర్మాణానికి చాలా తక్కువ ఖర్చు అవుతుందని, వీటిని నిర్మించి వృథా నీటిని వాటిలోకి పంపించడం ద్వారా ఆ ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెంపొందించుకోవచ్చన్నారు. ఇంకుడు గుంటలు నిర్మించినందున ఆ చుట్టు ప్రక్కల పడిన వృథాగా పోయే వర్షపు నీరు ఆ గుంటలో చేరి భూగర్భ జల మట్టము పెరిగి ఇదివరకు ఎండిపోయిన గొట్టపు బావులు తిరిగి జలసిరితో నిండిన సందర్భాలు అనేకం ఉన్నాయని రవీందర్ ముదిరాజ్ కోరారు.

## బండారి రాజిరెడ్డి సేవలు మరువలేనివి

*** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సౌత్ కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, రహీం, మురళి పంతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

*** ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం..**




ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ఈ నెల 15 నుంచి 18 వరకు తిరుపతి లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలోని రామవరం విఠల్ రావు మెమోరియల్ ఆఫీస్(విఎంఎ) సమావేశం ఏర్పాటు చేయడమైనది. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె ఖయ్యూం పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. 2020 నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. యువజన హక్కుల కోసం యువత మార్పు కోసం యువత పనిచేయాలని మే 15 చలో తిరుపతి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మజ్జిగ రణధీర్, ఎస్.కె రసూల్, బానోతు శ్రీనివాస్, ఎన్. విజయరాజ్, నాగరాజు, ఎస్. కె సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌమహల్లా ప్యాలెస్‌లో ప్రపంచ సుందరీమణులకు విందు!

హైదరాబాద్: మిస్ వరల్డ్ 2025 కంటెస్టెంట్లకు చౌహమల్లా ప్యాలెస్‌లో తెలంగాణ ప్రభుత్వం విందు ఏర్పాటు చేసింది. ఈ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. చౌమహల్లా ప్యాలెస్‌ను సందర్శించిన అనంతరం ప్రపంచ సుందరీమణులు పసందైన హైదరాబాదీ వంటకాలతో విందును ఆస్వాదించారు.



## క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు ప్రారంభం

ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాప్రా డివిజన్ లోని క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులను కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ డివిజన్ లోని క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ లో రూ.46 లక్షల వ్యయం తో స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ పనులు ప్రారంభించామని తెలిపారు. దాదాపు ఇరవైఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ వాసులు ఇళ్లముందు మురుగు నీరు, వర్షపు నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులకు గురై తన దృష్టికి తీసుకురావడంతో రూ.46 లక్షల వ్యయంతో నూతన స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ ఏర్పాటు పనులు మంజూరు చేయించామన్నారు. స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణంతో కాలానీవాసుల సమస్య తీరనుందని తెలిపారు. కాప్రా డివిజన్ లోని అన్ని కాలనీలు, బస్తీల అభివృద్ధికి తను నిరంతరం కృషి చేస్తున్నానని, తన క్రమశిక్షణ, దీక్షా దక్షతకు మెచ్చి కాప్రా ప్రజలు తనకు రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా భాధ్యతలు అప్పగించినవారికి సేవచేసే భాగ్యం కల్పించారని తెలిపారు. కాప్రా డివిజన్ ప్రజలకు ఋణపడి ఉన్నానని,డివిజన్ ప్రజల సేవలోఎల్లవేళలా అందుబాటులో సమస్యలు పరిష్కరిస్తూ, డివిజన్ అభివృద్ధి పనులు చేపడుతున్నానని తెలిపారు. జనావాసాలు పెరుగుతుండడంతో వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో చెరువులు, కుంటలు ఎండిపోయి భూఅంతర్భాగ నీటి ప్రవాహం, నీటి స్థాయి తగ్గి తీవ్ర నీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని, వర్షపు నీటిని స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్ (బాక్స్ వాటర్ డ్రైయిన్) ద్వారా రోడ్ల మీద నీరు నివలకుండా చేసి ఆ నీటిని చెరువులు,నాలాలకు మళ్లిస్తే భూఅంతర్భగ నీటి స్థాయి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా క్లాసిక్ ఎన్ క్లేవ్ కాలనీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిని సన్మానించి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎమ్ సి డి ఈ శ్రీ బాలకృష్ణ , ఏ ఈ శ్రీ సూరజ్ , సిబ్బంది , కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ , పడమటి మల్లారెడ్డి , బాబురావ్ , సంతోష్ చారి , ఆకుల సంతోష్ , శ్రీకాంత్ గౌడ్ , మనోజ్ కుమార్ , కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి అరుణ్ కిరణ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు అభిరామ్, విజయ్, కాలనీల ప్రతినిధులు పంకజ్ శర్మ, రామ్మోహన్, నరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు వ్యాపారస్తుల 400 క్వింటాళ్ల ధాన్యం సీజ్

*** సహకార శాఖ అధికారులు, వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు నమోదు.....**

*** ఏఈఓ సస్పెండ్, సెంటర్ ఇన్చార్జి విధుల నుంచి తొలగింపు......**

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రైతుల నుండి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి ఐకెపి కేంద్రంలోనే అట్టి 400 క్వింటాల ధాన్యం రాశులను గిట్టుబాటు ధరకు ముగ్గురు వ్యాపారస్తులు విక్రయించేందుకు చేసిన యత్నం బెడిసి కొట్టి, బట్టబయలు అయిన సంఘటన రాజపేట మండలం దూది వెంకటాపురం లో జరిగింది. భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి మంగళవారం కేంద్రాన్ని ఈ సందర్భంగా సందర్శించారు. రాజాపేట మండలం దూది వెంకటపూర్ కొనుగోలు కేంద్రం (పీఏసీఎస్)లో ముగ్గురు ధాన్యం వ్యాపారులు/ దళారులకు చెందిన 10 ధాన్యం కుప్పలను (సుమారు 400 క్వింటాళ్లు) మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. నక్కీర్తి కనకరత్నం, నక్కీర్తి లక్ష్మి,, వస్పరి మహేష్ వ్యాపారస్తులకు చెందినవిగా విచారణలో తేలింది. దూది వెంకటపూర్ కొనుగోలు కేంద్రంను రెవెన్యూ, వ్యవసాయం, సహకార, పౌర సరఫరాల బృందం విచారణ చేపట్టగా ఈ విషయం బహిర్గతమైంది. సదరు ముగ్గురు వ్యాపారులు అమాయకులైన చిన్న, సన్నకారు రైతులనుండి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి పీపీసీ కేంద్రం నందు మద్దతు ధరకు అమ్ముచు అక్రమ లాభాలను పొందుచున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో, అక్కడి రైతుల నువిచారణ చేసి వ్యాపారుల /దళారుల ధాన్యమును స్వాధీనం చేసుకున్నారు. అట్టి ధాన్యాన్ని సమీప మిల్లర్ కు భద్రపరిచేందుకు అందజేశారు. అతి ముగ్గురు వ్యక్తులను ధాన్యం వ్యాపారులు/ధళారులుగా గ్రామంలోని ప్రతి ఒక్కరు అంగీకరించి ధృవీకరించారు. ఈ సీజన్లో ఆ ముగ్గురు వ్యాపారులు 400 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని దూది వెంకటపూర్ కొనుగోలు కేంద్రంలో విక్రయించారని విచారణలో బయటపడింది.దీంతో సహకార శాఖ అధికారులు, ముగ్గురు వ్యాపారులపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ విషయమై అధికారిక చర్యలలో భాగంగా ఏఈవో ని సస్పెండ్ చేశారు, దూది వెంకటపూర్ పిఎసిఎస్ సెంటర్ ఇంచార్జ్ ను విధులనుండి తొలగించినట్లు ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు.ఈ ఘటన తో జిల్లాలోని అందరు అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం చేస్తు, కొనుగోలు కేంద్రాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యాపారులపై నిఘా ఉంచాలని ప్రత్యేకంగా ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఈ నెల 20 న దేశావ్యాపిత కార్మికుల సమ్మె ను జయప్రదం చేయాలి

*** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కార్మిక చట్టాల పరిరక్షణ....కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 20 న జరిగే దేశావ్యాపిత కార్మికుల సమ్మె ను విజయవంతం చేయాలనీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ పిలుపునిచ్చారు మంగళవారం కాప్రా ఏరియా లో మున్సిపల్ కార్మికుల తో కలిసి సమ్మె గోడ పత్రిక ను విడుదల చేసి ప్రసంగించారు. కేంద్రంలో బి జె పి ప్రభుత్వం కార్మిక చట్టాల ను నిర్వీర్యం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ మోడీ ప్రభుత్వం చేసిన 4 కోడ్స్ వల్ల శ్రమ దోపిడీ పెరిగిందని, గతంలో రద్దు చేసిన .. 44 చట్టాల ను పునరుద్దరేంచాలని డిమాండ్ చేసారు. మూత పడ్డ ప్రభుత్వ రంగ సంస్థలను తెరిపించడం తో పాటు కాంట్రాక్టు. ఔట్ సౌర్చింగ్ కార్మికుల ను పర్మినెంట్ చేయడం పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాల ను పెంచడం.. తదితర డిమాండ్ల తో ఏ ఐ టి యు సి తో పాటు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె లో పెద్దఎత్తున పాల్గొంటున్నారని బోస్ చెప్పారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు యాదగిరి, మహేష్, జయమ్మ, లక్ష్మి, యాదమ్మ, జనార్ధన్, హేమలత, బాలమణి, మిరియాల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరి కోసం సిబిల్ ప్రమాణికంగా చూడొద్దని వినతి



ప్రజాస్ఫూర్తి, కాప్రా : రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరి కోసం. సిబిల్ ప్రమాణికంగా చూడొద్దని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ రాష్ట్ర ఎస్ సి.కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కు రుణాలు మంజురి విషయంలో సిబిల్ ఉంటేనే రుణాలు వస్థాయని లేకపోతె రుణాలు రావని రాష్ట్రములో అన్నీ జిల్లాల్లో అధికారులు అంటున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటిలకు సిబిల్ చాల తక్కువగా వుంటది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెదవారికి న్యాయం జరుగుతది రేవంత్ రెడ్డి హయంలో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతది అని నమ్ముతున్నారన్నారు. కింద స్థాయిలో పెదవారు ఈ సిబిల్ విషయంలో చాలా నష్టపోతున్నారని, ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , డిప్యుటి సీఎం మల్లు బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెల్లీ పేద దళితులకి న్యాయము చేయాలని మంగళవారం మాసబ్‌ట్యాంక్ ఎస్ సి కార్పోరేషన్ ఆఫీస్ లో వినతి పత్రం అందజేశారు.



# ఇకనైనా శ్రమిద్దాం..!

**ఇరవై ఏళ్లకి థైరాయిడ్, పీసీఓడీ... ముప్ఫైలకే కీళ్ల నొప్పులు... అంతేనా, యాభైల్లో రావాల్సిన మెనోపాజ్... నలభైల్లోనే పలకరిస్తుంది... ఆపై ఆస్టియోపోరోసిస్, ఆల్జీమర్స్, క్యాన్సర్లు.... ఒకటేమిటి, ఈ తరం మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోగ్య సమస్యలు చాలానే. శరీరానికి తగిన కదలికలు లేకపోవడమే దీనికి మూలం అంటోంది ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక.**

'ఏమంత లావుగా ఉన్నావని వ్యాయామం చేస్తానంటున్నావ్' అంటారు ఇరవైల్లో! ఇక, ఆ తరవాత చూడాలి... గంటలకొద్దీ కూర్చుని చేసే ఉద్యోగం, పెళ్లి, పిల్లలు... ఒత్తిళ్లతో నలభై కేజీల బరువున్న అమ్మాయి కాస్తా అరవైలకు చేరుకుంటుంది. ఆపై ఏటికేడు వడ్డీ పెరిగినట్లుగా పెరుగుతూనే ఉంటుంది. అప్పటికే మారిన జీవనశైలి, పెరుగుతోన్న వయసు తాలూకు ప్రభావాలు ఒక్కొక్కటిగా జూలు విదుల్చుతాయి. దీంతో థైరాయిడ్, పీసీఓడీ, అధికరక్తపోటు... ఒకటేమిటి ఎన్నెన్నో బయటపడుతుంటాయి. దీంతో ఏ డాక్టరు దగ్గరికి వెళ్లినా వాకింగ్ చేస్తున్నారా? జిమ్‌కి వెళ్లండి... యోగా చేయండి అన్న సలహాలే. వారు చెప్పింది నిజమే! కదలికలు కరవైతే కండరాల సామర్థ్యం తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ పనిచేయనని మొరాయిస్తుంది. రక్తప్రసరణలో లోపాలు, గర్భాశయ పనితీరులో మార్పులు... మరెన్నో సమస్యలూ మొదలవుతాయి.

**మరేం చేయాలి?**

ఇంటినీ, వృత్తినీ సమన్వయం చేసుకోవాలన్నా, ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలన్నా, అనారోగ్యాల బారిన పడకూడదన్నా... మహిళలకు తగిన శారీరక సామర్థ్యం అవసరం. ఇందుకోసం పోషకాహారం తీసుకోవడంతోపాటు వ్యాయామాలు చేయడం తప్పనిసరి. వయసుకి తగ్గట్లుగా మహిళలు చేయగలిగే కసరత్తులు ఎంచుకుంటే ఆరోగ్యమే కాదు... ఆత్మవిశ్వాసమూ మీ సొంతమవుతుంది.

**20-30 ఏళ్లలోపు..**

ఈ దశలో మహిళలు శారీరకంగా దృఢంగా ఉంటారు. అందుకు తగ్గట్లే శక్తిని పెంపొందించే వ్యాయామాలను ఎంచుకోవాలి. ముఖ్యంగా రోజూ కనీసం 30 నిమిషాల జాగింగ్, సైక్లింగ్, డాన్స్, జుంబా వంటి కార్డియో వ్యాయామాలను చేయండి. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలానే, వారంలో 23 రోజులు డంబెల్స్, రెసిస్టెన్స్ బ్యాండ్స్ ఉపయోగించి వెయిట్ లిఫ్టింగ్ వంటి స్ట్రెంత్ ట్రైనింగ్‌పై దృష్టిపెట్టండి. ఇవి కండరాల బలాన్ని పెంచుతాయి. సూర్యనమస్కారాలు, ప్రాణాయామం వంటివి ఒత్తిడిని తగ్గించి, శరీర సౌష్ఠవాన్ని మెరుగుపరుస్తాయి.

3040 ఏళ్లలోపువారు... ఈ వయసులో లైఫ్‌స్టైల్ స్ట్రెస్, గర్భందాల్చడంలో సమస్యలు, హార్మోనుల్లో మార్పులు.... వంటివి ఎక్కువగా ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. బ్యాలెన్స్డ్ వర్కవుట్లను ఎంచుకోవాలి. ముఖ్యంగా రోజుకి 30 40 నిమిషాలు వేగంగా నడవాలి. కోర్ కండరాలను బలోపేతం చేయడానికి పిలాటీస్ ఎంచుకోవాలి. భుజంగాసనం,



ధనురాసనం వంటివి వెన్ను బలాన్ని పెంచుతాయి. మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. వారంలో మూడు రోజులు స్ట్రెంత్ ట్రెయినింగ్‌కి, రెండు రోజులు కార్డియో, మరో రెండు రోజులు యోగాకి కేటాయించుకుంటే మీకు వీటివల్ల కలిగే ప్రయోజనాలు సరిపోతాయి. చైర్ ఎక్సర్‌సైజ్‌లు: కూర్చొని చేసే వ్యాయామాలు కీళ్ల నొప్పులు ఉన్నవారికి అనుకూలం. అయితే, వర్కవుట్లు ప్రారంభించడానికి ముందు తప్పనిసరిగా మీ శారీరక స్థితి, అనారోగ్యాల గురించి వైద్యుడికి చెప్పాలి. వారి సూచనల మేరకే చేయాలి.

4050 మధ్య వయస్కులు... మెనోపాజ్ సమీపిస్తున్న ఈ దశలో ఎముకల ఆరోగ్యం, శరీర సౌష్ఠవం ముఖ్యం. తక్కువ ఒత్తిడి ఉండే వ్యాయామాలు ఎంచుకోవాలి. స్విమ్మింగ్, ఏరోబిక్స్ లాంటివి ఎంచుకుంటే కీళ్లపై ఒత్తిడి లేకుండా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతాయి. లైట్ డంబెల్స్ బాడీ వెయిట్ ఎక్సర్‌సైజ్‌లు ఎముకల సాంద్రతను పెంచుతాయి. రోజూ తప్పనిసరిగా 1015 నిమిషాల స్ట్రెచింగ్ అవసరం. ఇది శరీరాన్ని ఫ్లెక్సిబుల్‌గా మార్చడమే కాదు... కీళ్ల ఆరోగ్యాన్నీ కాపాడుతుంది. ఏం చేసినా రోజులో కనీసం అరగంటైనా వ్యాయామాలు చేయగలిగితేనే శారీరకంగా దృఢంగా ఉండగలరు.

50 ఏళ్లుఆపైన... ఈ వయసులో ఆరోగ్య సమస్యలు, కీళ్ల నొప్పులు సాధారణం. కానీ, అనారోగ్యాలు దరిచేరకూడదంటే మాత్రం తేలికైన, సురక్షితమైన వ్యాయామాలు ఎంచుకోవాలి. ముఖ్యంగా తాయ్‌చి, యోగా వంటివి శరీరాన్ని సౌకర్యంగా ఉంచడంతోపాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. యోగాలో అర్ధమత్స్యేంద్రాసనం, వృక్షాసనం వంటివి సాధన చేయడం వల్ల తగిన ఫలితాలు ఉంటాయి. రోజూ కనీసం 20 30 నిమిషాలు ఒత్తిడి లేని నడక గుండె ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది.

# జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతే..!



**కొందరు రాత్రి పూట తలస్నానం చేసి, జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతుంటారు. అయితే దీనివల్ల సౌందర్యపరంగా పలు సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. ఇలా జరగక్కూడదంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమంటున్నారు.**

* వీలు కుదుర్చుకొని ఉదయాన్నే తలస్నానం చేయడం మంచిది. తద్వారా రాత్రి పడుకునే సమయానికి కేశాలు సహజసిద్ధంగా ఆరిపోతాయి. కాబట్టి హెయిర్ డ్రయర్స్ ఉపయోగించే అవసరం ఉండదు. తద్వారా జుట్టు డ్యామేజ్ కాకుండానూ కాపాడుకోవచ్చు.
* తలస్నానం చేశాక కాటన్ టీషర్ట్ లేదంటే కాటన్ టవల్‌తో జుట్టును పొడిగా తుడుచుకోవాలి. కాటన్ వస్త్రం వెంట్రుకల్లోని తేమను సులభంగా పీల్చేసుకుంటుంది. తద్వారా జుట్టు త్వరగా ఆరిపోతుంది.
* వెంట్రుకలు దృఢత్వాన్ని కోల్పోకూడదంటే తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవడం మర్చిపోవద్దు.
* ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో పడుకునే ముందే తలస్నానం చేయాల్సి వస్తే సిల్క్ దిండు కవర్‌ను ఉపయోగించమంటున్నారు నిపుణులు. తద్వారా దిండుకు, వెంట్రుకలకు మధ్య రాపిడి తక్కువగా జరిగి జుట్టు డ్యామేజ్ కాకుండా కొంతవరకు రక్షించుకోవచ్చంటున్నారు.
* రాత్రుళ్లు జుట్టు ఆరబెట్టుకునే సమయం లేని వారు తక్కువ వేడితో బ్లోడ్రయర్స్ ఉపయోగించి వెంట్రుకల్ని ఆరబెట్టుకుంటే జుట్టు మరీ ఎక్కువగా డ్యామేజ్ కాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.
* తడి జుట్టుకు కొబ్బరి నూనె రక్షణ కవచంలా పని చేస్తుందని కొన్ని అధ్యయనాల్లో రుజువైంది. అందుకే తప్పని పరిస్థితుల్లో తడి జుట్టుతోనే నిద్రపోవాలనుకునే వారు కొన్ని చుక్కల కొబ్బరి నూనెను జుట్టు చివర్లకు రాసుకుంటే సరి!
* దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల కూడా వాటిపై చేరిన బ్యాక్టీరియా, ఫంగస్‌ల నుంచి కుదుళ్లను, ముఖ చర్మాన్ని కాపాడుకోవచ్చు.

# 'మఖానా'.. పోషకాల ఖజానా!



**తామర గింజలు.. 'మఖానా'గా పిలుచుకునే ఈ గింజల్లో బోలెడన్ని పోషకాలు నిండి ఉంటాయి. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే ఈ గింజలు ఆరోగ్యానికెంతో మేలని నిపుణులు చెబుతున్నారు. అయితే వీటిని కొందరు పచ్చిగానే తీసుకుంటే.. మరికొందరు వేయించుకొని, ఉడకబెట్టుకొని, కూరల్లో, స్వీట్లలో భాగం చేసుకుంటారు. ఎలా తీసుకున్నా.. తామర గింజలతో ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం రండి..**

బరువు తగ్గిస్తాయి! క్యాలరీలు మోతాదుకు మించి తీసుకోవడం వల్ల బరువు పెరుగుతాం. అయితే మఖానాతో ఆ సమస్య లేదంటున్నారు నిపుణులు. ఎందుకంటే దీనిలో క్యాలరీల శాతం తక్కువ! వీటిలో ఉండే ప్రొటీన్, ఫైబర్.. ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తాయి. ఫలితంగా ఆహారపు కోరికల్ని అదుపులో పెట్టుకోవచ్చు.. అధిక బరువునూ తగ్గించుకోవచ్చు.



**ఆ సమస్యలు రాకుండా..!**

* తామర గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వివిధ ఆరోగ్య సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి.
* గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రిస్తాయి.
* వీటిలోని క్యాల్షియం, మెగ్నీషియం.. ఎముకలు, దంతాల్ని దృఢంగా మారుస్తాయి. ఐరన్ రక్తహీనత సమస్య రాకుండా కాపాడుతుంది.
* మఖానాలో సోడియం తక్కువ.. పొటాషియం, మెగ్నీషియం.. వంటి ఖనిజాలు ఎక్కువ మోతాదులో ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.
* మఖానాలోని ఫైబర్ మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
* కేవలం ఆరోగ్యాన్నే కాదు.. మఖానాతో చర్మ సౌందర్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. వీటిని క్రమంగా తీసుకోవడం వల్ల ముఖంపై మొటిమలు, ముడతలు రాకుండా ఉంటాయి.అయితే అలర్జీ, గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపుబ్బరంతో బాధపడే వారు వీటిని దూరం పెట్టడమే మేలట!

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ అవగాహన నేపథ్యంలో సోమవారం మార్కెట్లు భారీ లాభాల్లోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. మంగళవారం మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో నిన్నటి లాభాలు ఆవిరయ్యాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ తదితర షేర్లలో అమ్మకాలతో ఒక్కసారిగా మార్కెట్లు కుదేలయ్యాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,572.81 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,043.69 పాయింట్లకు పడిపోయింది. చివరకు 1,281.68 పాయింట్లు పతనమై.. 81,148.22 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ 346.35 పాయింట్లు తగ్గి.. 24,578.35 వద్ద స్థిరపడింది. మంగళవారం ట్రేడింగ్‌లో దాదాపు 2,507 లాభపడగా.. 1,311 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పెరిగింది. క్యాపిటల్ గూడ్స్, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా సూచీలు ఒకటి నుంచి 1.6 శాతం పెరిగాయి. ఐటీ, మెటల్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, రియాలిటీ సూచీలు 0.9-2.5 శాతం తగ్గాయి. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, ఇన్ఫోసిస్, ఎటర్నల్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అత్యధికంగా నష్టపోయిన నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షియల్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా లాభపడ్డాయి.

## ఇక నుంచి యాడ్స్..
## ప్రైమ్ వినియోగదారులకు షాక్ ఇచ్చిన అమెజాన్




**న్యూఢిల్లీ:** ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియాలోని తమ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. జూన్ 17వ తేదీ నుంచి సినిమాలు మరియు టీవీ షోల మధ్యలో ప్రకటనలను ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ అధికారికంగా ప్రకటించింది. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో కంటెంట్‌పై మరింత పెట్టుబడి పెట్టాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. అయితే, ప్రకటనలు చూడటానికి ఇష్టపడని వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన యాడ్-ఫ్రీ ప్లాన్‌ను కూడా అమెజాన్ అందుబాటులోకి తీసుకురానుంది. ఈ యాడ్-ఫ్రీ ప్లాన్‌ను ఎంచుకోవడానికి వినియోగదారులు అదనంగా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి. ప్రస్తుతానికి ఉన్న అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ధరలో ఎలాంటి మార్పు ఉండదని అమెజాన్ స్పష్టం చేసింది. ప్రకటనలతో కూడిన కంటెంట్‌ను చూడటానికి అభ్యంతరం లేనివారు ప్రస్తుత ప్లాన్‌తోనే కొనసాగవచ్చు. అయితే, ప్రకటనలు లేకుండా చూడాలనుకునేవారు అదనపు రుసుముతో కొత్త ప్లాన్‌కు మారాల్సి ఉంటుంది. ఈ కొత్త ప్లాన్ నెలవారీగా రూ. 129 లేదా ఏడాదికి రూ. 699 ఉండవచ్చని తెలుస్తోంది.

భారతదేశంలోని ఓటీటీ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో అమెజాన్ తీసుకున్న ఈ నిర్ణయం వినియోగదారులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. నెట్‌ఫ్లిక్స్ వంటి కొన్ని ప్రధాన వేదికలు ఇప్పటికీ ప్రకటనలు లేని సేవలను అందిస్తున్నాయి. అమెజాన్ యొక్క ఈ చర్య వినియోగదారులను ఇతర వేదికల వైపు ఆకర్షించే అవకాశం కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ, జూన్ 17 నుంచి ప్రైమ్ వీడియోలో ప్రకటనల ప్రారంభం కానున్నాయి.

## భారత్‌లో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో వివో అగ్రస్థానం



**న్యూఢిల్లీ:** భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో కొన్ని ఫోన్లు అగ్రస్థానంలో ఉన్నాయి. సైబర్ మీడియా రీసెర్చ్ విడుదల చేసిన కొత్త నివేదిక ప్రకారం.. 2025 మొదటి త్రైమాసికంలో జనవరి నుండి ఏప్రిల్ వరకు భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో అమ్మకాలు 7 శాతం తగ్గాయి. మొదటి త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు తగ్గినప్పటికీ, రూ.25,000 పైగా ధర ఉన్న స్మార్ట్‌ఫోన్‌లు కూడా తక్కువ వృద్ధిని చూశాయి. అదే సమయంలో రూ. రూ.7,000 నుంచి రూ.25,000 మధ్య ధర ఉన్న ఫోన్లు 6 శాతం తగ్గాయి.

### 5జీ స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు పెరుగుతున్నాయి

2025 మొదటి త్రైమాసికంలో మొత్తం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో 5జీ స్మార్ట్‌ఫోన్‌లు 86 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 8,000 నుండి రూ. 13,000 వరకు ఉన్న ఫోన్లు 100 శాతం అమ్మకాలు సాధించాయి 5జీ స్మార్ట్‌ఫోన్ విభాగంలో రూ.10,000 లోపు అమ్మకాలు గణనీయంగా పెరిగాయని సైబర్ మీడియా రీసెర్చ్ తెలిపింది. సరసమైన ధరలకు 5జీ స్మార్ట్‌ఫోన్‌లను కొనుగోలు చేయడానికి వినియోగదారులు పెరుగుతున్నారని అధ్యయనం చూపిస్తుంది. షియోమి, పోకో, మోటరోలా, రియల్‌మీ వంటి బ్రాండ్లు ఈ వృద్ధికి నాయకత్వం వహిస్తున్నాయని తెలిపింది. 2025 మొదటి త్రైమాసికంలో భారతదేశంలో ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌గా వివో అవతరించిందని సైబర్ మీడియా రీసెర్చ్ వెల్లడించింది. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్‌లో 20 శాతం వృద్ధి చెందింది. వివో ఐదు మోడళ్లు, అవి వై29, టీ3 లైట్, టీ3ఎక్స్, టీ4ఎక్స్, మొత్తం 5జీ ఫోన్ అమ్మకాలలో 43 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం. దీని తరువాత శామ్సంగ్ స్టాక్ మార్కెట్లో 18 శాతం వృద్ధితో రెండవ స్థానంలో ఉంది. కానీ దాని ప్రసిద్ధ స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు 13 శాతం తగ్గాయి. ఈ విషయంలో షియోమికి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. గత సంవత్సరంతో పోలిస్తే స్టాక్ మార్కెట్లో దాని షేర్లు 13 శాతం తగ్గాయి. కంపెనీ స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు తగ్గడం వల్ల ఈ క్షీణతను ఎదుర్కొంది. అలాగే ఈ నివేదిక ప్రకారం, షియోమీ 2జీ, 4జీ ఫోన్‌ల అమ్మకాలు గణనీయంగా తగ్గాయి. 2జీ మొబైల్స్ 17 శాతం తగ్గుదల చూశాయి. 4జీ మొబైల్స్ కూడా 66 శాతం తగ్గుదల చూసాయి.

### భవిష్యత్తులో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు ఎలా ఉంటాయి?

దీని ఆధారంగా సాంకేతికత అభివృద్ధి, వినియోగదారుల ప్రాధాన్యతల ఆధారంగా 5జీ స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు పెరుగుతున్నాయి. భవిష్యత్తులో ఇది మరింత పెరుగుతుందని, ఇప్పటికే మార్కెట్లో ఉన్న 2జీ, 4జీ ఫోన్‌ల స్థితి పెద్దగా లేదని అధ్యయనం చెబుతోంది.

# అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18వ సీజన్ పునరుద్ధరణకు అడ్డంకులు తొలగడం.. సోమవారం బీసీసీఐ కొత్త షెడ్యూల్ ప్రకటించడంతో క్రీడా వినోదం కోసం అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. మే 17 నుంచి లీగ్ కొనసాగుతుందని చెప్పిన బీసీసీఐ.. ప్లే ఆఫ్స్, ఫైనల్ వేదికల్ని మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. ఈ నేపథ్యంలో టైటిల్ పోరుకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

ఫైనల్ ఒక్కటే కాదు క్వాలిఫయర్ 2 కూడా ఇక్కడే జరుగనుందని సమాచారం. వాతావరణ పరిస్థితులు, వర్ష సూచనను పరిగణనలోకి తీసుకొని ప్లే ఆఫ్స్ వేదికల్ని నిర్ణయించాలని బీసీసీఐ భావిస్తోందట. అందుకే.. జూన్ మొదటి వారం అహ్మదాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశం లేదట. సో.. అక్కడే నాకౌట్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు అధికారులు సన్నాహకాలు చేస్తున్నారని టాక్.

తొలి రెండు ప్లే ఆఫ్స్‌లో.. ఒకటి ముంబైలోని వాంఖడేలో ఆడిస్తారనే సమాచారం ఉంది. కానీ, ఇప్పటికే ముంబైలో రెండు మూడుసార్లు వానలు పడ్డాయి. దాంతో, వాంఖడేలో ఆడిస్తే.. వర్షం కారణంగా మ్యాచ్‌లు రద్దయితే జట్లు కీలక పాయింట్లు కోల్పోవాల్సి వస్తుంది. అందుకే.. వర్ష సూచన లేని ఢిల్లీ, జైపూర్, లక్నో నగరాల్లో ప్లే ఆఫ్స్ నిర్వహించేందుకు బీసీసీఐ మొగ్గు చూపుతోంది.

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 18వ సీజన్ వారం వాయిదా పడింది. ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరిచండంతో.. లీగ్‌ను కొనసాగించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. అయితే షెడ్యూల్‌లో మార్పులు చేయాల్సి వచ్చింది. మిగిలిన 17 లీగ్ మ్యాచులను ఆరు నగరాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్ వేదికగా ఒక్క గేమ్ కూడా జరగడం లేదు.

అందుకు కారణం ఏంటంటే.. సీఎస్కే, ఆరెంజ్ ఆర్మీలు.. సొంత ఇలాకాలో ఒకే ఒక మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, ఒక్క మ్యాచ్ కోసం బ్రాడ్‌కాస్టింగ్ పరికరాలను మోసుకెళ్లేందుకు బీసీసీఐ సుముఖంగా లేదు. మొహాలి, ధర్మశాలలో మ్యాచ్‌లు జరిపేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవు. మే 17న 18వ సీజన్ పునఃప్రారంభం కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతాను ఢీ కొట్టనుంది.

## బృందావన్ ఆశ్రమంలో విరుష్క జంట



**లక్నో:** భారత్ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ఆశ్రమానికి వెళ్లారు. తన భార్య, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ, ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్‌తో కలిసి ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రేమానంద్ గోవింద్ శరణ్ జీ మహరాజ్ స్వామీజీ వద్ద ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. విరుష్క దంపతులు బృందావన్ ఆశ్రమాన్ని సందర్శించడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలోనూ ఈ ఆశ్రమాన్ని సందర్శించి అక్కడ ప్రేమానంద్ మహరాజ్ స్వామీజీ చెప్పిన ప్రవచనాలను ఆలకించారు.

డ్యాషింగ్ బ్యాటర్, పరుగుల రారాజుగా పేరొందిన విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఉదయం ఇన్‌స్టా అకౌంట్‌లో ఓ భావోద్వేగపూరిత పోస్టును పెట్టాడు. టెస్టు క్రికెట్‌లో దేశం తరపున అరంగేట్రం చేసి 14 ఏళ్లు అవుతున్నట్లు కోహ్లీ తన పోస్టులో తెలిపాడు. టెస్టు ఫార్మాట్ తనకు ఎంతో నేర్పిందని, తనను పరీక్షించిందని, తతను తీర్చిదిద్దిందని, జీవితానికి కావాల్సిన ఎన్నో పాఠాలు నేర్పినట్లు కోహ్లీ పేర్కొన్నాడు. తెలుపు రంగు దుస్తుల్లో ఆడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందన్నారు. టెస్టు ఫార్మాట్‌ను వీడడం సులువైన అంశం కాదు అని, కానీ సరైన సమయం అని, ఆ ఫార్మాట్ ఎంతో చేశానని, తనకు కూడా ఎంతో కలిసి వచ్చిందన్నారు. ఊహించినదాని కన్నా ఎక్కువే లాభం జరిగిందని చెప్పుకొచ్చాడు.

## 2027లో రోహిత్, కోహ్లీ వరల్డ్‌కప్ ఆడరు: సునీల్ గవాస్కర్

**న్యూఢిల్లీ:** 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఆడేది డౌటే అని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తెలిపాడు. స్పోర్ట్స్ టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గవాస్కర్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రోహిత్, కోహ్లీలు ఇటీవల టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఆ ఇద్దరి వన్డే భవిష్యత్తు సెలెక్షన్ కమిటీ చేతుల్లో ఉంటుందన్నాడు. టెస్టులకు కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడాన్ని గవాస్కర్ తప్పుపట్టలేదు. సెలెక్టర్లతో చర్చించిన తర్వాత ఆ ఇద్దరు ఆటగాళ్లు నిర్ణయం తీసుకుని ఉంటారని గవాస్కర్ పేర్కొన్నాడు. టెస్టులకు విరమణ ప్రకటించాలన్న నిర్ణయాన్ని.. వాళ్లకు వాళ్లే తీసుకోవడం మంచి




పరిణామం అని, అనుకున్నట్లే జరిగిందన్నాడు.

టెస్టు, టీ20లకు రిటైర్ అయిన నేపథ్యంలో.. ఆ ఇద్దరూ 2027లో వన్డే వరల్డ్‌కప్ ఆడుతారన్న నమ్మకం లేదన్నారు. చాలా హుందాగా ఈ విషయాన్ని చెబుతున్నానని, వాళ్లు ఆ వరల్డ్‌కప్‌లో ఆడేది అనుమానమే అని, ఒకవేళ వాళ్లు సెంచరీల మీద సెంచరీలు చేస్తే .. ఆ దేవుడు కూడా వాళ్లను ఆపలేరని గవాస్కర్ అన్నాడు.

టెస్టులకు బుమ్రాను కెప్టెన్‌గా చేయాలన్న నిర్ణయాన్ని గవాస్కర్ సమర్థించాడు. వికెట్ల కోసం బుమ్రాకు ఎక్స్‌ట్రా ఓవర్లు వేయమంటారని, ఒకవేళ అతనే కెప్టెన్ అయితే, అతనికి కావాల్సిన సమయంలో రెస్ట్ తీసుకునే ఛాన్సు ఉంటుందన్నాడు.

## వన్డే, టీ20 స్క్వాడ్‌లో చిచ్చరపిడుగు..

### బ్రూక్ కెప్టెన్సీకి విండీస్ పరీక్ష..!

**లండన్:** ఇంగ్లండ్ జట్టు త్వరలోనే వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. మే నెలాఖరులో కరీబియన్ పర్యటన నేపథ్యంలో సెలెక్టర్లు మంగళవారం స్క్వాడ్‌ను ప్రకటించారు. హ్యారీ బ్రూక్ కెప్టెన్‌గా వన్డేలకు 16, టీ20లకు 15 మందితో కూడిన బృందం పేర్లను వెల్లడించారు. జోస్ బట్లర్ వారసుడిగా ఈమధ్యే పగ్గాలు అందుకున్న బ్రూక్‌కు ఇదే మొదటి సిరీస్. దాంతో, రెండు ఫార్మాట్లలో జట్టును విజేతగా నిలపాలని బ్రూక్ ఉవ్విళ్లూరుతున్నాడు.

ఐపీఎల్ 18వ సీజన్ ముంబై ఇండియన్స్ తరఫున చెలరేగుతున్న విల్ జాక్స్ దాదాపు ఏడాది తర్వాత టీ20లకు ఎంపికయ్యాడు. పేసర్ మాథ్యూ పాట్స్ రెండు సిరీస్‌ల స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. నిరుడు భారత పర్యటనలో తిప్పేసిన స్పిన్నర్ టామ్ హర్లే రెండేళ్ల తర్వాత సెలెక్టర్ల నుంచి పిలుపు వచ్చింది. లియాం డాసన్, పేసర్ ల్యూక్ వుడ్‌లు కూడా ఏడాది విరామం తర్వాత టీ20 స్క్వాడ్‌కు ఎంపికయ్యారు.

**ఇంగ్లండ్ వన్డే స్క్వాడ్:** హ్యారీ బ్రూక్(కెప్టెన్), జాకబ్ బెథెల్, బెన్ డకెట్, జోస్ బట్లర్, జో రూట్, జేమీ స్మిత్, బ్రౌడన్ కార్సే, టామ్ హర్లే, విల్ జాక్స్, సకీబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమ్ ఓవర్టన్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, టామ్ బ్యాంటన్, ఆదిల్ రషీద్.

**ఇంగ్లండ్ టీ20 స్క్వాడ్:** హ్యారీ బ్రూక్(కెప్టెన్), బెన్ డకెట్, ఫిల్ సాల్ట్, విల్ జాక్స్, జోస్ బట్లర్, రెహాన్ అహ్మద్, టామ్ బ్యాంటన్, జాకబ్ బెథెల్, బ్రౌడన్ కార్సే, లియాం డాసన్, సకీబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ల్యూక్ వుడ్.




### మే 29న తొలి వన్డే

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడిన 12 మందిని విండీస్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు సెలెక్టర్లు. కానీ, పవర్ హిట్టర్ అయిన లివింగ్‌స్టోన్‌పై వేటు పడగా ఫిల్ సాల్ట్ టీ20ల్లో చోటు సాధించాడు. అయితే.. గాయంతో బాధ పడుతున్న సీనియర్ పేసర్ మార్క్ వుడ్‌ను పక్కనపెట్టారు. సిరీస్ విజయానికొస్తే.. మే 29న తొలి వన్డే జరుగనుంది. జూన్ 6న పొట్టి సిరీస్ మొదటి మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు ఆతిథ్య వెస్టిండీస్‌ను ఢీ కొట్టనుంది.



# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష

**టాకీస్:** కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది.







# బాలయ్యతో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' దర్శకుడు మూవీ!

**టాకీస్:** "గుడ్ బ్యాడ్ అగ్లీ" లాంటి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ దర్శకుడు అధిక్ రవిచంద్రన్. టాలీవుడ్ నటుడు నందమూరి బాలకృష్ణతో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఫిల్మ్ నగర్ లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తమిళంలో "మార్క్ ఆంటోని" లాంటి బ్లాక్ బస్టర్ సినిమా తీసిన అధిక్ ఆ తర్వాత "గుడ్ బ్యాడ్ అగ్లీతో అజిత్ కుమార్‌కి బ్లాక్ బస్టర్‌ను అందించాడు. అయితే తాజాగా బాలయ్యతో అధిక్ సినిమా చేయబోతున్నట్లు వార్తలు రావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.

బాలయ్య బాబు మాస్ ఇమేజ్, అధిక్ రవిచంద్రన్ టేకింగ్ కలగలిస్తే సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో అని అభిమానులు ఊహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి బాలయ్యకి అధిక్ కథ చెప్పినట్లు తెలుస్తుంది. బాలయ్య కూడా అధిక్ చెప్పిన కథకు ఫిదా అయినట్లు సమాచారం. కాగా దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు అధిక్ అజిత్ తోనే తన తర్వాత సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ముంబైలో సెకండ్ లుక్ టెస్ట్..

## హెవీ మేకప్‌తో అల్లు అర్జున్ మల్టీపుల్ గెటప్స్



**టాకీస్:** పుష్ప2 చిత్రంతో తన ఇమేజ్‌ని అమాంతం పెంచుకున్న అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీతో ఓ చిత్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అర్జున్ బర్త్ డే రోజు ఈ చిత్రాన్ని అధికారకంగా ప్రకటిస్తూ..చిత్ర బృందం ఒక వీడియో రిలీజ్ చేసింది. ఆ వీడియోతో ఈ చిత్రం ఏ స్థాయిలో నిర్మాణం జరుపుకుంటుందో మనకి అర్థమవుతుంది. సమాంతర ప్రపంచం, పునర్జన్మ అనే కాన్సెప్ట్ తో ఈ చిత్ర కథ ఉండబోతోందనే టాక్ నడుస్తుంది. అల్లు అర్జున్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ పై అగ్ర నిర్మాత కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.

జులై చివరి వారం లేదా ఆగస్టు ఫస్ట్ వీక్ లో షూట్ కి వెళ్లే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తుంది. పుష్ప సిరీస్ విజయం తరవాత ఆయనకు దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్‌ను తెచ్చిపెట్టగా, తాజా చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే అల్లు అర్జున్ ముంబయిలోని మెహబూబ్ స్టూడియోలో లుక్ టెస్ట్ నిర్వహించారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రెండో లుక్ టెస్ట్ కూడా జరగనుంది. ఈ పరీక్ష కూడా ముంబయిలోనే నిర్వహించనున్నారు. ఈ టెస్ట్‌లో అల్లు అర్జున్ లుక్స్‌ని ప్రయోగాత్మకంగా పరిశీలించబోతున్నట్టు తెలుస్తుంది.

ఒక లుక్‌లో హెవీ ప్రోస్తెటిక్స్ మేకప్ ఉపయోగించనున్నట్లు సమాచారం. పాత్రకు తగ్గట్టు భిన్నమైన మేకోవర్‌లను ప్రయత్నిస్తూ నటనకు కొత్త ఒరవడి ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ లుక్ టెస్ట్‌లు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అట్లీ చిత్రం కోసం అల్లు అర్జున్ మల్టిపుల్ గెటప్పులలో కనిపించబోతున్నట్లు జోరుగా ప్రచారం నడుస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రావల్సి ఉంది. అట్లీతో అల్లు అర్జున్ మొదటిసారి పనిచేయనుండటంతో ఇది అభిమానుల్లో పెద్ద అంచనాలు పెంచుతోంది. పార్లల్ యూనివర్స్ కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ చిత్రం హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని టాక్.

# నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ

## ముందు అనుకున్న స్టోరీ వేరన్న లోకేశ్ కనగరాజు



**టాకీస్:** రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు తెలిపారు.

రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు అనిపించింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌పై ఆసక్తి సన్నగిల్లిపోయింది. భవిష్యత్‌లో ఎప్పుడైనా కొత్త ఆలోచన వస్తే, ఆ కథను అందుకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తా. అంతేకానీ, అదే కథను పట్టుకుని రజనీ సర్ విలువైన సమయాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదని లోకేశ్ కనగరాజ్ చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' విషయానికొస్తే భారీ బడ్జెట్, భారీ తారాగణంతో లోకేశ్ దీన్ని తీర్చిదిద్దారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది.

# 'సర్పట్ట పరంబారై'కి సీక్వెల్ రాబోతుంది : ఆర్య

**టాకీస్:** తమిళ దర్శకుడు పా. రంజిత్ కెరీర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో సర్పట్ట పరంబారైకి ఒకటి. ఆర్య కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో దుషారా విజయన్ కథానాయికగా నటించింది. పశుపతి కీలక పాత్రలో నటించాడు. బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం లాక్‌డౌన్ టైంలో నేరుగా ఓటీటీలో విడుదలై సూపర్ హిట్‌ను అందుకుంది. ఈ సినిమా కోసమే ఆర్య తన బాడీని కూడా మార్చుకున్నాడు. అయితే ఈ సినిమా వచ్చిన దాదాపు 4 ఏండ్ల తర్వాత మళ్లీ దీనికి సీక్వెల్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని తాజాగా నటుడు ఆర్య ఒక వేడుకలో వెల్లడించాడు.

ఆర్య మాట్లాడుతూ.. సర్పట్ట పరంబారైకి సీక్వెల్ రాబోతుంది. ఈ సినిమా షూటింగ్ ఆగష్టులో స్టార్ట్ కాబోతుంది. ప్రస్తుతం పా.రంజిత్ వెట్టువం సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా షూటింగ్ అయ్యాకా సర్పట్ట పరంబారై సీక్వెల్ స్టార్ట్ అవుతుందంటూ ఆర్య చెప్పుకొచ్చాడు.



కథ విషయానికొస్తే.. 1970ల నేపథ్యంలో ఉత్తర చెన్నైలోని రెండు వర్గాలైన ఇడియప్ప పరంబరై మరియు సర్పట్ట పరంబరై మధ్య జరిగిన ఘర్షణల చుట్టూ ఈ చిత్రం తిరుగుతుంది. ఈ ప్రాంతంలోని బాక్సింగ్ సంస్కృతి మరియు దాని సంబంధిత రాజకీయాలను కూడా ఇది ప్రదర్శిస్తుంది.

# టాలీవుడ్‌లో ఎంట్రీకి నాకు ఇదే సరైన సినిమా

## తమిళ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి

## 'భైరవం' చిత్రంతో తెలుగు సినీ రంగ ప్రవేశం చేస్తున్న అదితి

**టాకీస్:** ప్రముఖ తమిళ దర్శకుడు శంకర్ కుమార్తె అదితి శంకర్ 'భైరవం' చిత్రంతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్‌లు కథానాయకులుగా నటిస్తున్న ఈ చిత్రానికి విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్న ఈ సినిమాను పెన్ స్టూడియోస్ సమర్పణలో జయంతిలాల్ గడా అందిస్తున్నారు.



ఈ సందర్భంగా అదితి శంకర్ విలేకరులతో మాట్లాడుతూ తన తొలి తెలుగు సినిమా అనుభవాలను పంచుకున్నారు. "నా తొలి తమిళ చిత్రం 'విరుమన్' చూసిన తర్వాత దర్శకుడు విజయ్ కనకమేడల గారు నాకు ఫోన్ చేసి 'భైరవం' కథ చెప్పారు. కథ బాగా నచ్చడంతో వెంటనే అంగీకరించాను. తెలుగులో ఇదే నా మొదటి సినిమా. టాలీవుడ్‌లో నా ప్రవేశానికి ఇది సరైన చిత్రమని గట్టిగా నమ్ముతున్నాను. ఒక మంచి సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది" అని ఆమె తెలిపారు.

తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, "మా నాన్నగారి సినిమాల షూటింగ్స్ కోసం హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు వచ్చేదాన్ని. ఇప్పుడు నేనే నా సినిమా షూటింగ్ కోసం ఇక్కడికి రావడం చూస్తుంటే, నా కల నిజమైనట్లు అనిపిస్తోంది" అని అదితి పేర్కొన్నారు. తన తండ్రి ఇమేజ్‌ను తాను గౌరవంగా భావిస్తానని, ఎప్పుడూ దానిని ఒత్తిడిగా తీసుకోలేదని ఆమె స్పష్టం చేశారు. 'భైరవం'లో తన పాత్ర గురించి వివరిస్తూ, "ఈ సినిమాలో నేను బోల్డ్, నిజాయితీగా ఉంటూనే చాలా చలాకీగా ఉండే అమ్మాయి పాత్రలో కనిపిస్తాను" అని చెప్పారు.

చిత్రీకరణ సమయంలో తన సహనటులైన సాయి శ్రీనివాస్, మనోజ్, రోహిత్‌లకు తమిళం మాట్లాడటం రావడంతో వారితో కలిసి పనిచేయడం చాలా సౌకర్యవంతంగా అనిపించిందని అదితి అన్నారు. "సెట్స్‌లో ప్రతి క్షణం ఎంతో ఆస్వాదించాను. నిర్మాత రాధామోహన్ గారు చాలా మంచి వ్యక్తి, ప్రతిరోజూ సెట్స్‌కు వచ్చేవారు. దర్శకుడు విజయ్ కనకమేడల గారికి తన పనిపై స్పష్టమైన అవగాహన ఉంది. శ్రీ చరణ్ అద్భుతమైన సంగీతం అందించారు" అంటూ చిత్ర యూనిట్‌ను ప్రశంసించారు.

తెలుగు సినిమాలపై తన ఇష్టాన్ని తెలుపుతూ, "నాకు బాగా ఇష్టమైన తెలుగు సినిమా 'మగధీర'. థియేటర్‌లో నేను చూసిన తొలి తెలుగు చిత్రం అదే. ఆ సినిమా చూశాక రాజమౌళి గారికి, రామ్ చరణ్ గారికి పెద్ద అభిమానిగా మారిపోయాను. భవిష్యత్తులో చారిత్రక, పీరియాడిక్ చిత్రాలతో పాటు నటనకు సవాలు విసిరే పాత్రలు చేయాలని ఉంది" అని అదితి శంకర్ తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అదితి శంకర్‌తో పాటు ఆనంది, దివ్య పిళ్లై కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. భారీ అంచనాల నడుమ 'భైరవం' ఆగస్ట్ 30న విడుదల కానుంది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.